



# దేవుడు పొరపాట్లు చేయడు

గోఫీ - బల్గేరియా

**సంపాదకుని సందేశం :** ఈ వారం మిషన్ పొలపు కథ బల్గేరియా ముఖ్యపట్టణమైన సోఫియాలో ఉన్న 'కలర్‌ఫుల్ హోప్' అనే సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్గార్టెన్ గురించినది. ఈ త్రిమాసము యొక్క 13వ సబ్బాతు కానుకలలో కొంత భాగం ఈ కిండర్గార్టెన్ కు వినియోగించబడును. ఈ కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుకలు ' అని కూడా పిలుస్తారు.

గోఫీ యొక్క తండ్రి, తల్లి ఆ సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్‌గా వచ్చినప్పుడు , వారు ఏదో పొరపాటుగా వచ్చారేమోనని ఉపాధ్యాయురాలు భావించారు.

తండ్రి దేహమంతయూ, తల నుండి కాలి వరకు పచ్చబొట్లతో నిండిపోయి ఉన్నది, మరియు తల్లి ఒక ఫ్యాషన్ మోడల్ వలె కనిపించారు. వారు తమ కుమారుడు గోఫీని చేర్పించడానికి ఒక స్థలం కోసం వెతుకుతున్నారు. తమ కిండర్ గార్టెన్ వారి బిడ్డకు సరైన స్థలం కాకపోవచ్చని చెప్పాలనే కోరికను ఉపాధ్యాయురాలు అతికష్టం మీద అణచుకున్నారు.

మౌనంగా ప్రార్థిస్తూ, ఆ తల్లిదండ్రుల యొక్క బాహ్య స్వరూపాన్ని బట్టి వారి పట్ల తనలో ఏర్పడిన ప్రతికూల భావాలను తొలగించుకున్నారు. అప్పుడు ఆమె తల్లిదండ్రులతో,ఆ కిండర్ గార్టెన్లో సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ ఉపాధ్యాయులు ఉన్నారని, వారు పిల్లలకు యేసును ప్రేమించడం నేర్పిస్తారని చెప్పింది. "అవును, మేము మా అబ్బాయిని ఇక్కడ చేర్పించాలను కుంటున్నాము."అని తల్లిదండ్రులు ఉత్సాహంగా బదులిచ్చారు.

గోఫీ ఇతరపిల్లల మాదిరిగా లేడు. మానసిక ఎదుగుదలలో వెనుకబడి ఉన్నాడు. అతను కిండర్ గార్టెన్ కు వచ్చినప్పుడు, ఇతర పిల్లలతో మాట్లాడలేకపోయేవాడు మరియు కేవలం కొన్ని శబ్దాలు మాత్రమే చేయగలిగేవాడు. అతని ప్రవర్తన "ఆటిజం "(మానసిక ఎదుగుదల లోపం) ఉన్న పిల్లల ప్రవర్తనలాగే ఉండేది. ఉపాధ్యాయు

రాలు చాలా రోజుల పాటు గోఫీ కోసం ప్రార్థించారు మరియు అతని మాటతీరు, ప్రవర్తన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి అతనితో సన్నిహితంగా మెలిగే వారు.

కాలం గడిచేకొద్దీ, గోఫీ తల్లి కి తన కొడుకు పట్ల ఎంతో అంకితభావంతో ఉందని మరియు కిండర్ గార్టెన్ పట్ల చాలా అభిమానం కలిగి ఉందని ఉపాధ్యాయురాలు తెలుసుకున్నారు. తాను చేయగలిగిన ప్రతి విధమైన సహాయం గోఫీ కి చేయాలని ఉపాధ్యాయురాలు తలంచినది. ఫ్యాషన్ మోడల్ లాగా కనిపించే గోఫీ తల్లి, సూపర్ మార్కెట్లలో వస్తువులను తక్కువ ధరకు విక్రయించే సేల్స్ కు వెళ్లి ఉత్తమమైన వస్తువులను తక్కువ ధరలకు కొనడం ద్వారా కిండర్ గార్టెన్‌కు డబ్బు ఆదా చేయడంలో సహాయపడుచుండటం, ఉపాధ్యాయురాలి కి ఆశ్చర్యం కలిగించింది.

గోఫీ మానసిక ఎదుగుదల గురించి అతని తల్లి కూడా ఆందోళన చెందుచున్నది కాబట్టి ఉపాధ్యాయురాలు ఇంట్లో గోఫీకి ఎలా మద్దతు ఇవ్వాలనే విషయంపై తల్లికి మార్గనిర్దేశం చేయడానికి ఆమెతో క్రమం తప్పకుండా సమావేశం కావడం ప్రారంభించారు. నెలలు గడిచేకొద్దీ, గోఫీ మాట్లాడటం మొదలుపెట్టాడు

మరియు ఇతర విషయాలలో కూడా మెరుగుదల సాధించాడు. ఉపాధ్యాయురాలు కి మరియు గోఫీ తల్లికి మధ్య ఒక ఆత్మీయ స్నేహం ఏర్పడింది. గోఫీ తండ్రి, ఒక బల్గేరియన్ గ్యాంగ్‌స్టర్‌కు అంగరక్షకుడిగా పనిచేస్తున్నాడని కూడా ఉపాధ్యాయురాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయురాలు గోఫీ మరియు అతని కుటుంబం కోసం ప్రార్థించడం కొనసాగించారు.

ఒక రోజు ఉదయం, గోఫీ తల్లి నుండి ఉపాధ్యాయురాలికి ఒక వీడియో సందేశం వచ్చింది. గోఫీ ఇంటి వద్ద అనారోగ్యంతో ఉన్నాడు, మరియు ఆ వీడియోలో, అతను, “అమ్మా, ఆధ్యాత్మిక అల్పాహారం సమయం అయింది!” అని అన్నాడు.

కిండర్ గార్టెన్లో, ఉపాధ్యాయురాలు ఉదయకాల ఆరాధనను ఆధ్యాత్మిక అల్పాహారం అని పిలిచేవారు. ఇప్పుడు, గోఫీ తన తల్లితో కలిసి ఇంట్లో ఉదయకాల ఆరాధన చేయాలని కోరుకున్నాడు. ఆ వీడియోలో, గోఫీ కిండర్ గార్టెన్‌లో ఉదయకాల ఆరాధన సమయంలో పాడే పాటల వంటి ఒక క్రైస్తవ పాటను కూడా పాడాడు. ఆ తర్వాత, కిండర్ గార్టెన్ బహుమతిగా ఇచ్చిన తన పిల్లల బైబిల్‌ను పట్టుకుని తాను చదవాలనుకున్న కథను తన తల్లికి చూపించాడు.

అందును బట్టి తాను చాలా సంతోషించానని ఉపాధ్యాయురాలితో తల్లి చెప్పింది. ఉపాధ్యాయురాలు కూడా ఎంతో ఆనందపడ్డారు. గోఫీ తల్లి దేవునిని గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉందని ఆమె గ్రహించి, ఆమెకు బైబిల్ అధ్యయనాలు చెప్పడం ప్రారంభించింది. గోఫీ ఇంటి వారి జీవితం మారిపోయింది. అతని తండ్రి మాంసం తినడం మాని వేసాడు. కిండర్ గార్టెన్లో పిల్లలకు ఆరోగ్యకరమైన భోజనం పెట్టేవారు, దాంతో గోఫీ ఇంట్లో మాంసం తినడం మాని వేసాడు. అందువల్ల, ఆ

కుటుంబం మొత్తం మాంసం తినడం మానివేసింది. మాంసం లేకుండా గోఫీ తండ్రి ఆరోగ్యంగా ఉన్నాడని తల్లి చెప్పింది. ఆ తర్వాత, తండ్రి అంగరక్షకుడిగా తన ఉద్యోగాన్ని వదిలేసి, వ్యాయామ విద్య నేర్పు ఉపాధ్యాయుడు కావడానికి పాఠశాలలో చేరారు.

తర్వాత, గోఫీ తండ్రి వ్యాయామ విద్య ను బోధించడం కోసం వారి కుటుంబం వేరే పట్టణానికి వెళ్ళారు. కానీ ఉపాధ్యాయురాలు, మరియు గోఫీ తల్లి ఒకరితో ఒకరు సంప్రదిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం, గోఫీనాలుగో తరగతిలో చదువుతున్నాడు, అన్ని సబ్జెక్టులలో 'ఏ 'గ్రేడ్ తెచ్చుకునే విద్యార్థిగా ఉన్నాడు. తల్లి బాప్తిస్మం తీసుకోవాలనుకుంటోంది, కానీ అంతకంటే ముందుగా , ఇప్పటివరకు సహజీవనం చేస్తున్న గోఫీ తల్లి దండ్రులు వివాహం చేసుకోవాలని అనుకుంటున్నారు. ఇప్పుడు దేవుని మరియు ప్రభుత్వం దృష్టిలో తమ బంధాన్ని అధికారికంగా చేసుకోవాలనుకుంటున్నారు.

ఇప్పుడు గోఫీ తల్లి సౌందర్య నిపుణురాలిగా పనిచేస్తూ, తన ఖాతాదారులతో యేసుపై తనకున్న ప్రేమను బహిరంగంగా పంచుకుంటుంది. ఆమె తన ఖాతాదారులకు ఇవ్వడం కొరకు కిండర్ గార్టెన్ వారు చాలా బైబిళ్లు, ఇతర పుస్తకాలను పంపారు. మిషనరీ అవ్వాలన్నది గోఫీ తల్లికి ఉన్న కల.

గోఫీ తండ్రిని, తల్లిని సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్‌కు తీసుకువచ్చినప్పుడు దేవుడు ఎటువంటి పొరపాటు చేయలేదు అని ఉపాధ్యాయురాలికి ఇప్పుడు స్పష్టంగా అర్థమైంది . దేవుడు వారి జీవితాలలో ఒక అద్భుతం చేశాడు. తమ కుమారుడిని సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్‌కు తీసుకురావలెనన్న వారి నిర్ణయం వారి జీవితాలను శాశ్వతంగా మార్చివేసింది.

ఈ త్రిమాసం యొక్క 13 వ సబ్బాతు కానుకలలో కొంత భాగం, కలర్ఫుల్ హోప్ కిండర్ గార్టెన్‌కు అద్దె భవనం నుండి సోఫియాలోని సొంత భవనంలోకి మారడానికి వినియోగించబడుచున్నది. ఇక్కడకు వచ్చే పిల్లలలో సగానికి పైగా సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చిలో సభ్యులు కాని కుటుంబాల నుండి వస్తారు. కొందరు దేవునిని నమ్మరు. బల్గేరియాలో జీవితాలను మార్చే ఈ ప్రాజెక్టుకు ధారాళంగా మీరు సమర్పించు కానుకలకై మీకు మా కృతజ్ఞతలు.